## ముంగిలిపట్టులో దొంగలు పడ్డారు.!

చంద్రగిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



మండల పరిధిలోని ముంగిలిపట్టు గ్రామంలో బుధవారం తెల్లవారు జామున (సుమారు 2 గంటల నుండి) దొంగలు గ్రామంపైబడి దాదాపు 9 ఇళ్ళల్లో చోరీకి తెగబడినట్లు తెలిసింది. ముందస్తు పథకంలో భాగంగా తాళం వేసిన ఇళ్ళను టార్గెట్ చేసిన దొంగలు రెండు ఇళ్ళలో అందినకాడికి బంగారు, వెండితో పాటు విలువైన వస్తువులను దోచుకుపోయినట్లు తెలిసింది. ఈ చోరీలపై కొంత మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు గ్రామంలోని సిసి కెమెరాలను పరిశీలించి దొంగలను పసిగట్టే ప్రయత్నంలో వున్నారు.

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# భక్తులకు సౌలభ్యంగా దర్శనం

# వసతి కల్పనే లక్ష్యం!

### 'తిరుమల విజన్ -2047' పై ప్రణాళికంగా ముందుకు



ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను "మోడల్‌టౌన్"గా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా భక్తులకు సౌలభ్యంగా స్వామివారి దర్శనం, వసతి కల్పనే లక్ష్యంగా టిటిడి పాలకమండలి అడుగులేస్తోంది. ఇందుకు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు మంచి ఆలోచనతో వడివడిగా ముందుకు నడుస్తుండగా టిటిడి ఈఓ జె.శ్యామలరావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పూర్తిస్థాయిలో అవగాహన, అనుభవంతో సమన్వయంతో పనిచేస్తున్నారు. తిరుమలక్షేత్రాన్ని ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణకు "తిరుమల విజన్ -2047"టిటిడి అమలుచేయనుంది. ఈ విషయంపై ఈనెల 11వతేదీ మంగళవారం అమరావతిలో సిఎం చంద్రబాబునాయుడుతో టిటిడి పాలకమండలి, అధికారులు సమావేశమవుతున్నారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు లక్షలాదిమంది భక్తులకు సంతృప్తికరంగా చేయించడం, నిన్ననే రథసప్తమిపర్వదినాన ఏడువాహన సేవలకు 2.50లక్షలమంది భక్తులు హాజరైనా సకల సౌకర్యాలు కల్పించి,చిన్నపాటి లోటులేకుండా, అసంతృప్తి తెలియకుండా భక్తులు ఆనందపరవశులయ్యారు. దీంతో ఇప్పుడు తిరుమల విజన్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు సిద్ధమయ్యారు. టిటిడిలో హిందూయేతర ఉద్యోగులు 18మందిని బదిలీ చేశారు. తిరుమలను అన్ని విధాలా మరింత ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తీర్చిదిద్దేందుకు వ్యూహాత్మక ప్రణాళికలు రెడీ అయ్యాయి. కొండపై గోవిందనామ స్మరణ తప్ప మరొకటి వినిపించకూడదని ఆదేశాలతో రాజకీయవ్యాఖ్యలకు చెక్ పెట్టేశారు. రాజకీయనాయకులకు ప్రత్యేక ప్రోటోకాల్ ,హంగు ఆర్భాటం ఉండకూడదని సిఎం ఇప్పటికే స్పష్టంచేసేశారు. లక్షలాదిమంది భక్తులకు సౌకర్యాలు ,వసతి,దర్శనాలను మెరుగు పరచడం,ఉద్యోగుల్లో మరింతగా భక్తిభావం కలిగించడం, భక్తులను గోవింద నామంతో పలకరించడం వంటివి అమలుచేయనున్నారు. తిరుమల అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేయడంలో భాగంగా ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని జోనల్ అభివృద్ధి ప్రణాళికను సవరించడం, తిరుమలలో పవిత్రతను కాపాడుతూ భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి వ్యూహాలను రూపొందిస్తున్నారు. ఈ ప్రతిపాదనలతో 11వతేదీ సిఎంతో కీలకంగా చర్చించే అవకాశం ఉంది. ఆలయం ప్రాశస్త్యం, శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిని ప్రపంచానికి మరింత ఇనుమడింపజేసేలా పాలకమండలిలో తీసుకునే ఏ మంచి నిర్ణయానికి తనపూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి భరోసానిచ్చిన విషయం తెలిసిందే.

# వైసిపిలో కలవరం!

### ఎంఎల్‌సి గైర్హాజరుపై అంతర్మథనం -ఆ నలుగురికీ ఓదార్పు...ఓ ఐదుగురు బహిష్కరణ !!



ప్రభాతవార్త-తిరుపతి:

తిరుపతి నియోజకవర్గంలో ఇప్పుడు వైసిపి నేతల్లో కలవరం మొదలైంది. మొన్నటివరకు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్‌లో ఎదురులేని బలమున్న 47మంది వైసిపి కార్పొరేటర్లు మంగళవారం జరిగిన రెండవడిప్యూటీ మేయర్ ఎన్నికలో ఏకంగా 25మంది విప్‌ను ధిక్కరించి టిడిపి కూటమికి మద్దతునివ్వడంతో అసలు రాజకీయం మొదలైంది. తిరుపతి వైపిసిలో తిరుగులేని నేతగా అన్ని తానై చక్రంతిప్పిన పూర్వఎంఎల్ఏ, టిటిడి మాజీ ఛైర్మన్ ,తాజాగా ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకరెడ్డి ,తిరుపతి సమన్వయనేత భూమన అభినయ్‌రెడ్డికి నమ్మినబంట్లుగా పెత్తనం చలాయించిన ఎస్‌కె బాబు, ముద్రనారాయణ,పొన్నాలచంద్ర, నరసింహాచారి, పరదేశినరేంద్ర, కుడితి సుబ్రమణ్యం, దొడ్డారెడ్డి ప్రవళిక, దొడ్డారెడ్డి ప్రతాప్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి ,రాధ, దూదికుమారి, తిరుత్తణి శైలజ అన్నా అనితయాదవ్, అన్నా సంధ్యయాదవ్ వంటి కీలక కార్పొరేటర్లు కూటమిపంచన చేరారు. వీరంతా గత ఆరునెలలుగా కూటమిపార్టీ నేతలతో, తిరుపతి సిట్టింగ్ ఎమ్మెల్యే తరణి శ్రీనివాసులుతో చట్టపట్టాలు వేసుకుని తిరుగుతున్నా కనీసం పట్టించుకోలేదనేది వైసిపి వర్గీయుల్లో విమర్శలు . కాగా వైసిపి సమన్వయనేత అభినయ్‌రెడ్డిపై అలిపిరి పోలీసులు కేసు నమోదు చేయడంతో మరింత సంచలనంగా మారింది.

**-అంతా నాటకీయమే!:**

ఈ నేపథ్యంలో డిప్యూటీ మేయర్ ఎన్నికకు కొన్నిగంటల ముందు వైసిపి కార్పొరేటర్లు అవినాశ్, అమరనాథ్, అనిల్, మోహన్‌కృష్ణ కూడా కూటమికి మద్దతు తెలియజేసి ఓటు వేయడంతో ఇప్పుడు ఆ పార్టీనేతలు ఢోలాయమానంలో పడ్డారు. కానీ ఆ నలుగురు తమ పరిస్థితిని వివరించి, అనివార్యపరిస్థితుల్లో, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తామంటే ఓటువేశామని, వేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని భయ పెట్టడంతో టిడిపికి ఓటువేశామని, తప్పు చేశాం..క్షమించండి అంటూ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి, సమన్వయనేత అభినయ్‌రెడ్డి కాళ్ళపై పడి వేడుకున్నారు. అయినా 25మంది వైసిపి కార్పొరేటర్లలో భూమన కుటుంబానికి నమ్మకస్తులుగా ఉన్న వారిని ఎందుకు పార్టీలో కొనసాగిస్తున్నారనేది సమాధానంలేని విషయంగా మారింది.

**-ఐదుగురిపైనే వేటు!:**

డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో వైసిపి నిబంధనలు ఉల్లంఘించిన కార్పొరేటర్లు ప్రవళికరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తిరుత్తణి శైలజ, దూదికుమారి, రాధ వారి కుటుంబంలోని క్రియాశీలక సభ్యులను కూడా పార్టీనుండి బహిష్కరించినట్లు జిల్లా అధ్యక్షుడు ఆదేశాలు జారీ చేయడంతో పెద్ద సంచలనంగా మారింది.

**-ఎంఎల్‌సి హోదాలో గైర్హాజరుపై అంతర్మథనం:**

తిరుపతి కార్పొరేషన్‌లో 47మంది బలమున్న వైపిసి కార్పొరేటర్లు ఎదురుదెబ్బతో ఆ పార్టీ పూర్తిగా పట్టుకోల్పోయిందనేది జనంలో చర్చమొదలైంది. ఇందుకు మంగళవారం జరిగిన డిప్యూటీ మేయర్ ఎన్నికలో ఒకేఒక్కడు టిడిపి కార్పొరేటర్ ఆధిక్యం చేజిక్కించుకోవడమే.ఈ ఎన్నికకు ఎక్స్ అఫిషియోసభ్యుడుగా ఉన్న ఎంఎల్‌సి డాక్టర్ సుబ్రమణ్యం దూరంగా ఉండటం కూడా కూటమికి మద్దతునేనని హాట్‌టాఫిక్‌గా మారింది. మరీ ఎంఎల్‌సి తీరుపై వైసిపిలోనే ఒక వర్గం విరుచుకుపడుతోంది.

## వెటర్నరీ వర్సిటీలో జూడాల సమ్మె ఉధృతం

### -పరిపాలనా భవనాన్ని ముట్టడించిన విద్యార్థులు
### -అధ్యాపకుల సీఏఎస్ ఇంటర్వ్యూలను అడ్డుకునే యత్నం
### -గౌరవ వేతనం పెంచే వరకు వెనక్కి తగ్గేది లేదంటున్న జూడాలు





తిరుపతి విద్య ఫిబ్రవరి 5 ప్రభాత వార్త

ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో జూడాలు సమ్మెను ఉధృతం చేశారు. గౌరవ వేతనాలను పెంచాలని గత మూడు రోజులుగా సమ్మెకు దిగిన వెటర్నరీ వైద్య విద్యార్థులు బుధవారం వర్సిటీ పరిపాలనా భవనం వద్దకు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లారు.ఒక్క సారి పరిపాలనా భవనాన్ని ముట్టడించి బైటాయించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమకు న్యాయం జరిగే వరకు సమ్మె విరమించేది లేదని ప్రభుత్వం,వర్సిటీ అధికారులు తక్షణం యూజీ,పీజీ విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలని డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా తరగతలు బహిష్కరించి సమ్మె చేస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంబీబీఎస్, అల్లోపతి, డెంటల్, హోమియోపతి, ఆయుర్వేదిక్ లో ఇంటర్న్‌షిప్ చేస్తున్న యూజీ విద్యార్థులకు రూ. 26వేలు, పీజీ చేస్తున్న వైద్యులకు రూ. 50వేలు చెల్లిస్తున్నారు. అదే తరహాలో వెటర్నరీ యూజీ, పీజీ ఇంటర్న్‌షిప్ చేస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం అందించాలన్నారు. ప్రస్తుతం తమకు అందుతున్న రూ.7వేలతో రోజువారి ఖర్చులకు సైతం అందడం లేదని, తల్లిదండ్రులను ఖర్చులకోసం ప్రతినెల బ్రతిమలాడుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వర్సిటీ అధికారులకు పలుమార్లు విన్నవించినా దాటవేత దోరణితో వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా విద్యార్థులు సైతం గళమెత్తి సమ్మెలో పాల్గొన్నా అధికారులకు కనికరం లేదా అన్ని ప్రశ్నించారు. ఇంత పెద్ద ఎత్తున విద్యార్థులు సమ్మె చేస్తున్నా అధికారులు మాత్రం ఏసీ గదులలో కూర్చుని పదోన్నతుల కోసం అధ్యాపకులకు నామమాత్రంగా కేరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సీఏఎస్) ఇంటర్వ్యూలు జరపడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వెటర్నరీ కళాశాల యూజీ, పీజీ విద్యార్థులు సుమారు 300మందికి పైగా పాల్గొన్నారు.

## అరణియార్ జలాశయంలో

# 14 లక్షల చేప పిల్లలు విడుదల

పిచ్చాటూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



అరణియార్ రిజర్వాయర్‌లో చేప పిల్లలను వదులుతున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

మండల కేంద్రంలో బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరులు, ఎమ్మెల్యే ఆదిమూలం కలసి పర్యటించారు. కలెక్టర్, ఎమ్మెల్యేలను క్లస్టర్ ఇన్‌చార్జి ఇళంగోవన్‌రెడ్డి శాలువ కప్పి, గజమాలతో సత్కరించారు. పిచ్చాటూరు అరణియార్ ప్రాజెక్టులో తుడా నిధులతో 2.00 కోట్ల వ్యయంతో వ్యూ టవర్, బోటింగ్ జెట్టీ పనులను పరిశీలించి పలుసూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం మత్స్య శాఖ వారు ఏర్పాటు చేసిన అరణియార్ జలాశయంలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 14 లక్షల చేపలను విడుదల చేశారు. పిచ్చాటూరు అరణియార్ ప్రాజెక్టు సమీపంలో అక్వేరియం చేపల పెంపకం యూనిట్‌ని పరిశీలించి ఆయునిట్ యజమానితో అక్వేరియం చేపల పెంపకం గురించి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిచ్చాటూరు మెయిన్ రోడ్డు నుంచి పిచ్చాటూరు దళితవాడ వరకు రూ.13 లక్షల 50 వేలతో నూతనంగా వేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. పిచ్చాటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రసూతి విభాగాన్ని ల్యాబ్ గదులను పరిశీలించారు. కేంద్రంలో విదులు నిర్వహిస్తున్న ఈ కేంద్రంలో చుట్టు పక్కల గ్రామాల వారికి ఈ ఆరోగ్య కేంద్రంలోని కాన్పులు జరిగే విధంగా వారికి వివరించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ మదనగోపాల్‌రాజు, ఏఎంసీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, ఆయకట్టు ఛైర్మన్ రవిరెడ్డి, నాయకులు పద్మరాజు, జయచంద్రనాయుడు, సర్పంచ్ డిల్లీ, చిన్న, వాసు, నాగరాజు, రుకేష్, సుగంధర్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే



కోట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

వాకాడు ఆర్టీసీ డిపో చరిత్రలో ఆరు కోట్ల రూపాయల వ్యయంతో పది నూతన బస్సులను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. బుధవారం కోట ఆర్టీసీ ప్రాంగణంలో పది నూతన బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రజా విజయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందన్నారు. వాకాడు డిపో నుంచి ఇప్పటి వరకు 12 కొత్త బస్సులను ప్రారంభించుకున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులను అడిగిన వెంటనే బస్సులను మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. అదే విధంగా గతంలో గూడూరు నుంచి తిరుమలకు రోజూ ఐదు బస్సులు నడిచేవని, ప్రస్తుతం ఒక్క బస్సు కూడా లేదన్నారు. ఆర్టీసీ ఆర్ఎం పెద్ద మనసుతో గూడూరు నుంచి తిరుమలకు నిరంతరం బస్సులు నడపాలని ఆయన కోరారు. బస్సులను మంజూరు చేసినందుకు సీఎం చంద్రబాబునాయుడికి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు, మంత్రి నారా లోకేష్‌కు, ఆర్టీసీ రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కె.జయజయరావు, ఎంపిడిఓ వేణు, నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, పలగాటి భాస్కర్‌రెడ్డి, కొత్తపాలెం జలసంఘం అధ్యక్షులు నెల్లూరు మోహన్‌రెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ మధుయాదవ్, తీగల సురేష్‌బాబు, ఆర్ఎం నరసింహారావు, డిజిఎం చినపెంచలయ్య, ఎంపిటిసిలు సురేష్, షంషుద్దిన్, మైనార్టీ బిసి సెల్ అధ్యక్షులు మస్తాన్‌బాషా, బిసి సెల్ అధ్యక్షుడు చాపల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ పదవిపై సిఎం నిర్ణయమే ఫైనల్ !!

### - ఎవరి పేరు వచ్చినా మద్దతు ఇవ్వాల్సిందే.. ముఖ్యనేతల కీలక నిర్ణయం !!

కుప్పం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

కుప్పం మున్సిపల్ ఛైర్మన్ బంతి సిఎం చంద్రబాబు నాయుడు కోర్టుకు చేరింది. సిఎం చంద్రబాబు మున్సిపల్ ఛైర్మన్‌గా ఎవర్ని ఎంపిక చేసి సీల్డ్ కవర్‌లో పేరు పంపుతారో వారే ఛైర్మన్‌గా ఎంపికవుతారని అం దుకు అందరూ మద్దతు పలకాల్సిందేనని ముఖ్యనేతలు కీలక నిర్ణయం తీసుకున్నారు. కుప్పం మున్సిపల్ ఛైర్మన్ పదవిపై మంగళవారం రా త్రి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం తదితరులు పది మంది మున్సిపల్ కౌని ్సలర్లు, ముఖ్య నేతలతో ఫామ్‌హౌస్‌లో మంతనాలు జరిపిన విషయం విదితమే. కాగా మున్సిపల్ ఛైర్మన్ పదవిపై సిఎం చంద్రబాబు నిర్ణయమే ఫైనల్ అని, మార్పు ఉండదని సుస్పష్టం చేశారని తెలిసింది. మున్సిపల్ ఛైర్మన్ పదవిని పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం కన్వీనర్, మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి త్రిలోక్ సతీమణి భాగ్యలక్ష్మి త్రిలోక్, క్లస్టర్ ఇన్‌చార్జ్ విజి ప్రతాప్‌తో పాటు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, మున్సిపల్ కౌన్సిలర్ సోమశేఖర్‌లు ఆశించినట్లు సమాచారం. అయితే వీరిలో ఒక్కరికి మాత్రమే సిఎం అవకాశం ఇస్తారని, పదవి ఎవరికి వచ్చినా అందరూ కలసి పనిచేయాలని సూచించినట్లు సమాచారం. అదే విధంగా మున్ముందు కుప్పం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు ఊపందుకుంటాయని ఆయా వార్డుల అభివృద్ధికి కౌన్సిలర్లు చొరవ చూపాలని సూచించినట్లు తెలిసింది. అతిత్వరలో కుప్పం పట్టణంలో జరిగే ఫేజ్ 3 రోడ్డు విస్తరణ పనులపై ప్రజలకు వివరించి అభివృద్ధికి సహకరించాలని కౌన్సిలర్లు ప్రజలకు నచ్చజెప్పి అభివృద్ధికి సహకరించాలని పేర్కొన్నట్లు సమాచారం. కాగా త్వరలోనే సిఎం చంద్రబాబునాయుడు నుంచి మున్సిపల్ ఛైర్మన్ పదవికి పేరును అధికారికంగా ఖరారు చేసి సీల్డ్ కవర్‌లో పంపుతారని తెలిసింది.

## ఆగివున్న మినివ్యాన్‌ను

# ఢీకొన్న కారు

### ఒకరు మృతి-మరో నలుగురికి తీవ్రగాయాలు

నాయుడుపేట, పిబ్రవరి 5 ప్రభాతవార్త

నాయుడుపేట పట్టణంలోని మల్లాంజంక్షన్ వద్ద నూతనంగా నిర్మించిన తిరుపతి-నెల్లూరు రింగురోడ్డుపై ఆగివున్న మినివ్యాన్‌ను వెనుక నుండి కారు ఢీకొనడంతో సొలేటి ప్రవీణ(45)మృతిచెందగా మరోనలుగురు తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం తెల్లవారుజామున జరిగింది.పోలీసుల సమాచారం మెరకు వివరాలిలా ఉన్నాయి.నాయుడుపేట పట్టణం రాజగోపాలపురం చెందిన ప్రవీణ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలో జరిగే రథసప్తమి వేడుకలకు వెళ్ళి తిరిగి నాయుడుపేటకు వస్తున్న సమయంలో మల్లాంజంక్షన్ సమీపంలో నూతనంగా నిర్మించిన రింగ్‌రోడ్డుపై ముందుగా ఆగివున్న మినివ్యాన్‌ను ప్రమాదవశత్తు కారు వెనుక నుండి ఢీకొంది.దీంతో కారులో ప్రయాణిస్తున్న సొలేటి ప్రవీణ మృతిచెంగా అనూష,లక్ష్మినారాయణ,రాజ్యలక్ష్మి,సుమంత్‌లు తీవ్రంగా గాయపడ్డారు.విషయం తెలుసుకొన్న నాయుడుపేట సిఐ బాబి తనసిబ్బందితో కలిసి సంఘటన స్థలంకు చేరుకొని ప్రమాదాన్ని పరిశీలించారు.అనంతరం మృతదేహాన్ని పంచనామ నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.గాయపడిన వారిపరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యంకోసం నెల్లూరుకు తరలించారు.నాయుడుపేట సిఐ బాబి కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# పట్టణ నడిబొడ్డులో ఆక్రమణలు!

### నిద్రావస్థలో మున్సిపాలిటి - బోర్డు పెట్టి చేతులు దులుపుకుంటున్న అధికారులు

***శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువైంది. గత పాలకులు విచ్చల విడిగా మున్సిపల్ ఆస్తులను తన అనుయాయులకు కట్టబెడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువైంది. మున్సిపాలిటి ఎంచక్కా స్థలాల ముందు 'ఈ స్థలం మున్సిపాలిటిది, ఎవ్వరూ ప్రవేశించరాదని, ప్రవేశిస్తే శిక్షార్హులంటూ బోర్డులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డులో కోట్ల విలువ చేసే ఆస్తులు ఎంపిడిఓ కార్యాలయం పక్కనే ఉన్నాయి. అక్కడ ఆక్రమణలకు రంగం సిద్ధం అయ్యినట్లు సమాచారం. అయితే ఇక్కడ భూములున్న విషయమే టిపిఓకు తెలియక పోవటం కొసమెరుపు***

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఓ వైపు స్థలాలు విచ్చల విడిగా ఆక్రమణలకు గురౌతుంటే పట్టించుకునే దిక్కులేదు. గతంలో మున్సిపల్ స్థలాల్లో దుకాణాలు నిర్మించుకుంటే ఇక్కడ పని చేసిన ఓ కమిషనర్ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కోర్టుకు వెళ్ళమని సలహాఇచ్చి వారికి రక్షణ కల్పించారు. ప్రస్తుతం పనిచేస్తున్న అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టి చేతులు దులుపుకుంటు న్నారు. ఇక శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్‌లో ఐదెకరాల స్థలంలో ఎన్‌టిఆర్ పార్కును నిర్మిం చారు. పక్కనే రోడ్డు దానిపక్కన ఎంపిడిఓ కార్యాలయం, దాని వెనుక గత పాలకులు వైద్యఆరోగ్య కేంద్రాన్ని నిర్మించారు. అక్కడ ఇంకా సుమారు ఒక ఎకరాకుపైగా స్థలం ఉంది, గత పాలకులు ఆసుపత్రి నిర్మించారు. ఇక్కడ ఒక ఆరోగ్య కేంద్రం ఉందనే సమాచారం అక్కడ ప్రజలకు కూడా తెలియదు, సమాచారం తెలియటానికి సూచిక బోర్డుల్లేదు. దాని పక్కనే స్వర్ణముఖి నది వరకు ఖాళీ స్థలం, ఇది మున్సిపాలిటికి సంబంధించిన, దీని వెనుక కోట్లు విలువ చేసే ఆపార్టుమెంట్లు వెలసి ఉన్నాయి.

**ఎవరికన్ను పడిందో ఏమో?**



ఎంపిడిఓ కార్యాలయం పక్కనే
మున్సిపల్‌స్థలంలో మట్టి తరలించిన దృశ్యం

శ్రీకాళహస్తి ఎంపిడిఓ కార్యాలయానికి వెనుక కోట్లు రూపాయల విలువ చేసే భూములున్నాయి. ఇక్కడ ఎంచక్కా మట్టి తోలి, రాత్రికి రాత్రే దీనిని చదునుచేస్తున్నారు. మున్సిపాలిటి అధికారులు బోర్డు పెట్టేశాము కదా అని మౌనం వహిస్తారు. నిర్మాణాలు చేపట్టిన తరువాత అధికారులు హంగామా చేస్తారు, ఆక్రమణదారులు కోర్టులకెళ్ళి రక్షణ పొందుతారు. మరి ఎంపిడిఓ కార్యాలయం వెనుక ఆక్రమణల్లో ఎవరి హస్తం ఉందో ఏమో? ముక్కంటీశునికే ఎరుక.

**టిపిఓ వివరణ:**

శ్రీకాళహస్తి మున్సిపాలిటికి సంబందించిన ఎంపిడిఓ కార్యాలయం వెనుక స్థలంలో మున్సిపల్ బోర్డు ఉంది. మట్టి తోలుతున్నారు, మున్సిపాలిటి ఏమైనా కట్టడాలు చేపట్టిందా? అని ప్రభాతవార్త టిపిఓను వివరణ కోరగా, ఆమె తనకు అక్కడ స్థలం ఉన్నట్లు తెలియదని, బుధవారం రికార్డులు పరిశీలిస్తామంటూ వివరణ ఇవ్వటం కొస మెరుపు.

## గుండిశెట్టిపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

శాంతిపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మండలంలోని గుండిశెట్టిపల్లి గ్రామంలో వ్యవసాయాధికారి అప్పోజి అధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా తెగుళ్లు, పురుగు నివారణ చర్యలు, రైతుల కోసం అందుబాటులో ఉన్న యాప్ గురించి వివరించారు. వివిధ పంటల సాగు, సస్య రక్షణపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయంపై జెడ్‌బిఎన్ఎఫ్ సిబ్బంది చిట్టెమ్మ, చెంగలరాయలు వివరించారు. మహిళా అధ్యక్షురాలు అనసూయ, మహిళా రైతులు, విఎఎలు పాల్గొన్నారు.

## బాగుపడిన అరంట్లపల్లి రోడ్డు

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లాబాబు చొరవతో అరంట్ల పల్లెకు వెళ్లే మార్గం బాగుపడింది. వివరాలు ఇలా.. ఉన్నాయి. మదనపల్లి రోడ్డులోని ఈడిగ పల్లె నుంచి అరండ్లపల్లి వెళ్ళే రోడ్డు మార్గం మర్మాతులకు గురైందని స్థానిక ప్రజలు ఇటీవల రాత్రి నాయకుడు చల్లా బాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య పరిష్కారానికి ఆయన మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డికి పురమాయించారు. ప్రజల ఫిర్యాదుల మేరకు ఆ రోడ్డు మరమ్మతులు దగ్గరుండి పూర్తి చేయడంతో పాటు ప్రజలకు సౌకర్యంగా మార్చడంతో పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ధోబి ఘాట్ మరమ్మతులకు రూ.3 లక్షలు

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



పట్టణ పరిధిలోని ధోబి ఘాట్ మరమ్మతులకు బీసీ కార్పొరేషన్ ద్వారా మూడు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. శ్రీదేవి తెలిపారు. గురువారం 7 గంటల ప్రాంతంలో క్షేత్రస్థాయిలో ధోబి ఘాట్ సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు సి. రమేష్, నాగరాజు రెడ్డప్ప వెంకటేశు వెంకటరమణ, రజక సంఘం హర్షం వ్యక్తం చేశారు.

## మైనార్టీ కార్పోరేషన్ రుణాలకు దరఖాస్తులు

శాంతిపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త




2024-25సం॥కు గాను మైనా ర్టీ కులాల వారు మైనార్టీ కార్పోరేంషన్ రుణాల కోసం ఈనెల 7వతేది లోగా ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ ప్రేమ్‌రాజ్‌కుమార్ కోరారు. ప్రభుత్వ స్లాబ్ 1, 2,3,4 అనే విభాగాలుగా యూనిట్లను మంజూరు చేస్తుందన్నారు. ఈ నాలుగుస్లాబ్‌లకు 1లక్ష,3లక్షలు,5లక్షలు, 8లక్షల వంతున రుణ ం మంజూరు చేసి యాభై శాతం బ్యాంక్ రుణంగా అందిస్తుందన్నారు. అర్హత కలిగిన వారు రుణాలు పొంది చిన్న తరహా వ్యాపారాలు, పరిశ్రమలు, వ్యవసాయ అనుబంధ యూనిట్లు ఏర్పాటుచేయాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు ఎంపిడిఓ బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఆదేశించిన యూనిట్లను ఆయా బ్యాంకర్లు మంజూరు చేయాలని కోరారు.

## ఎస్టీయూ డైరీక్యాలండర్ ఆవిష్కరణ




పెద్దపంజాణి ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:

ఎస్టీయూ ఉపాధ్యాసంఘానికి చెందిన నూతన సంవత్సర డైరీ,క్యా లండర్లను బుధవారం ఎంపీపీ రెడ్డెప్ప,ఎంపీడీఓ బాలాజీలు ఆవిష్కరించారు.ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో విధ్యాప్రమానాలు పెంచేందుకు ఉపాధ్యాయ సంఘం కృషిచేయాలని సూచించారు. కార్యక్రమం లో తెదేపా నేతలు చలపతి,లింగాపురం సర్పంచ్ రుద్రమూర్తినాయుడు, మంజునాథ్ ఎస్టీయూ ఉపాధ్యా యసంఘం మండలఅధ్యక్షులు బాబురెడ్డి,ప్రధానకార్యదర్శి గురుప్రసాద్,ఆర్థిక కార్యదర్శి శివప్రకాష్ బాబు,డివిజినల్ కన్వీనర్ నారాయణస్వామి,రాష్ట్రమైనార్టీ కన్వీనర్ అంజాద్‌ఆలీఖాన్,జిల్లా కౌన్సిలర్ నాగరాజు,లక్ష్మీపతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం జగన్‌ను కలసిన ఎమ్మెల్సీ భరత్

కుప్పం, ఫి బ్రవరి 5 ప్రభాతవార్త



మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని బుధవారం ఎమ్మెల్సీ, కుప్పం వైకాపా ఇన్‌చార్జ్ భరత్ విజయవాడ క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా ఆయన కుప్పంలో పార్టీ తాజా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని వైఎస్ జగన్ భరత్‌కు సూచించారు. గత అసెంబ్లీ ఎని న్నికల సందర్భంగా పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రతి ఫలం దక్కుతుందని మరలా వైకాపాకు మంచి రోజులు వస్తాయని ప్రస్తావించారు. త్వరలోనే కార్యకర్తలను కలిసేందుకు వైఎస్ జగన్ సుముఖత వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని అధైర్య పడవద్దని సూచించారు.

## మద్యం షాపు దరఖాస్తులకు మూడు రోజుల గడువు పెంపు

కుప్పం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

గీత కులాలకు మంజూరైన మద్యం షాప్‌కు సంబంధించి దరఖాస్తుల సీ ్వకరణకు ఈనెల 8వతేది వరకు ప్రభుత్వం గడువు పొడిగించినట్లు కుప్పం ఎక్సైజ్ సిఐ నాగరాజ తెలిపారు. గుడుపల్లె మండలంకు మంజూరైన ఒక షాపుకు కేవలం ఒక్క దరఖాస్తు మాత్రమే దాఖలు చేశారన్నారు. ఆసక్తిగల దరఖాస్తు దారులు నేటివిటీ, కులధృవీకరణ పత్రాలతో పాటు తిరిగి చెల్లించని 2లక్షలకు చలాన్ లేదా డిడి చెల్లించి దరఖాస్తు చేయవచ్చున్నారు. ఈనెల 10వతేది చిత్తూరులో జిల్లా కలెక్టర్ వారి సమక్షంలో లక్కీ డ్రా నిర్వ హించడంజరుగుతుందన్నారు.మిగతావివరాలకుకుప్పం ఎకై ్సజ్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## ఉద్యానవన పంటల శిక్షణ కేంద్రంగా కుప్పం సిఒఇ

– ప్రాజెక్ట్ డైరెక్టర్ ఢిల్లీ ఎంబసీ బ్రహ్మదేవ్

కుప్పం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కుప్పంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (సిఒఇ) ఉద్యానవన పంటల సాగు, మొక్కల అంటుకట్టు విధానాలకు శిక్షణ కేంద్రంగా మారడం ఆనందంగా ఉందని ఇండో – ఇజ్రాయిల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఢిల్లీ ఎంబసీ బ్రహ్మదేవ్ పేర్కొన్నారు. బుధవారం సిఒఇలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 12 రాష్ట్రాలకు చెందిన ఉద్యానవన అధికారులకు మూడు రోజుల పాటు ఇక్కడ అంటుకట్టు విధానంపై శిక్షణ ఇవ్వడంతో పాటు క్షేత్రస్థాయిలో వారు పంటలను పరిశీలించారన్నారు. గ్రీన్‌హౌస్, పాలీహౌస్‌లలో చేపడుతున్న మొక్కల పెంపకంపై ఉత్తరాది రాష్ట్రాల అధికారులు ఎంతో ఆసక్తి కనబరిచారన్నారు. 2019లో సిఎం చంద్రబాబునాయుడు దూరదృష్టితో కుప్పంలో ఏర్పాటుచేసిన సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ నేడు దేశంలోనే అటు రైతులు, ఇటు అధికారులు, విదేశీ ప్రతినిధులకు ఎంతో ఉపయోగపడుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికి జాతీయ స్థాయిలో మూడు విడతలుగా కుప్పంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. కుప్పం సిఒఇ అందిస్తున్న సేవలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు రావడం ఎంతో గర్వకారణమన్నారు. జిల్లా ఉద్యానవన అధికారి మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ కుప్పం హారీకల్చర్ హబ్ ద్వారా మరిన్ని సేవలు అందించేందుకు ప్రభుత్వానికి తగు నివేదికలు పంపడం జరుగుతుందన్నారు. సమావేశంలో హార్టీకల్చర్ ఎడి కోటేశ్వరరావు, ఉద్యానవన అధికారులు డింపుప్రియశ్రీ, వింధ్య పాల్గొన్నారు.

## కొత్తగా డ్రైనేజీల నిర్మాణాలకు కొలతల సేకరణ

కుప్పంరూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కుప్పం మున్సిపల్ పాతపేట 23,24 వార్డుల్లో నూతనంగా డ్రైనేజీల నిర్మాణాలకు సంబంధించి బుధవారం మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్ నేతృత్వంలో మున్సిపల్ సిబ్బంది కొలతలు తీశారు. అలాగే ఈ ప్రాంతాల్లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని ఆయన వారిని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## అక్రమబియ్యం నిల్వల కేంద్రంగా వి.కోట

వి.కోట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



వి.కోట కేంద్రంగా అక్రమ బియ్యం రవాణా కొనసాగుతోంది. ఇక్కడ ఉన్న ఓ రైస్ మిల్‌కు తమిళనాడు బియ్యంను తరలించి అక్కడనుంచి కర్ణాటకలోని బంగారుపేటకు తరలించి అక్కడ పాలిష్ చేయించి అదే బియ్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ కొంతమంది బియ్యం స్మగ్లర్లు యధేచ్ఛగా దోచుకుంటున్నారు. సంబంధిత అధికారులకు ఈ విషయం తెలిసినా పట్టించుకోరనే ఆరోపణలు ఉన్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా సరే సంబంధిత వ్యక్తులు తమ అక్రమ బియ్యం దందాను మాత్రం కొనసాగిస్తున్నారంటే వారి ధనబలం ఏపాటిదో ఊహించుకోవచ్చు. తమిళనాడులో అక ్కడి ప్రభుత్వం ఉచితంగా అందించే బియ్యాన్ని వి.కోటకు చెందిన కొందరు సేకరిస్తున్నారు. వీరికి పగలురాత్రి తేడా లేకుండా బియ్యం రవాణా అవుతుంద ంటే అతిశయోక్తి కాదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమిళఅక్రమబియ్యం రవాణాపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

## చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## పేటిఎం ఫౌండేషన్‌చే కుప్పం ఏరియా ఆస్పత్రికి ఆధునిక అంబులెన్స్‌లు

– కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్

–66లక్షలు చేసే వాహనాలు.. అత్యాధునిక అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ సిస్టం !!




కుప్పం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ చూపిన చొరవతో కుప్పం ఏరియా ఆస్పత్రికి అత్యాధునిక అంబులెన్స్‌లు రెండు సమకూర్చేందుకు పేటిఎం ఫౌండేషన్ ముందుకువచ్చింది. ఈ అంబులెన్స్‌ల్లో అత్యాధునిక అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ సిస్టం (ఎఎల్ఎస్ఎస్) ఏర్పాటుచేయనున్నారు. తద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయాన్ని తప్పించే అవకాశం ఉంటుంది. జిల్లా ఆస్పత్రిలో మాత్రమే ఉ ండే ఈ తరహా అంబులెన్స్‌లను కుప్పంకు సైతం తెప్పిస్తున్నారు. ఈ వాహనాలు దాదాపు 66లక్షల విలువ చేస్తాయి. బుధవారం కడ కార్యాలయంలో అంబులెన్స్‌ల ఏర్పాటుకు సంబంధించి పేటిఎం ఫౌండేషన్‌తో కడ పి.డి. వికాస్ మర్మత్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

## బిసి కార్పోరేషన్ రుణాలకోసం ధరఖాస్తు చేసుకోండి

చౌడేపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ప్రభుత్వం బిసి కార్పోరేషన్ ద్వారా అందిస్తున్న రాయితీ రుణాల కోసం ధరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ లీలామాధవి, ఇఓఆర్డీ కృష్ణవేణిలు తెలిపారు. స్థానిక పరిపాలనా భవనంలో వారు మాట్లాడుతూ బిసి కార్పోరేషన్ ద్వారా మండలానికి 56యూనిట్లు మంజూరయ్యాయన్నారు. ఆయా యూనిట్లను పట్టణంలోని బ్యాంకులకు కేటాయించారన్నారు. బ్యాంకుల్లో రుణాలు లేకుండా అర్హత గల వారందరూ ఈనెల 7లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలనీ, మరిన్ని వివరాలకు స్థానిక కార్యాలయం, ఆయా సచివాలయాల్లోని అధికారులతో సంప్రదించాలన్నారు.

## ప్రజలకు ప్రమాదాలపై అవగాహన కల్పించండి

పుంగనూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



రోడ్డు భద్రతపై ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని రవాణా శాఖ అధికారిని సుప్రియ సూచించారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోడ్డు భద్రత ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్య అధికారి మధుసూదనాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వైద్యశాలలో ఉన్న రోగులకు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలకు అత్యధికంగా రోడ్డు ప్రమాదాల ద్వారా గాయపడిన వారే వస్తుం టారని అటువంటి వారికి వారి బంధువులకు ప్రజలకు అర్థమయ్యే రీతిలో రోడ్డు ప్రమాదాల వల్ల ఎదుర య్యే విపత్కర పరిస్థితులను వివరించాలన్నారు. ఈ సందర్భంగా ఆమె రోడ్డు ప్రమాదాల్లో గాయపడి వచ్చిన రోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేషన్‌కు కూత వేటులో రెండు ద్విచక్ర వాహనాలు చోరీ

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



పట్టణంలో పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో మంగళవారం అర్ధరాత్రి దుండగులు తాళం వేసిన దుకాణం నుంచి ద్విచక్ర వాహనాన్ని చోరీకువెళ్లారు వివరాలు ఇలా ఉన్నాయి. గోకుల్ సర్కిల్ వ ద్ద బాబాజన్ టూ వీలర్ సేల్స్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం అర్ద రాత్రి దొంగలు బాబాజాన్ రేకుల షెడ్డు దుకాణాన్ని టార్గెట్ చేశారు. చాక చక్యంగా డోర్ షీట్ ను తొలగించి రెండు వాహనాలను దోచుకెళ్లారు. పోలిస్టేషన్‌కు కూత వేటు దూరం లో నేషనల్ హైవే రోడ్డులో ఉన్న దుకాణంలో చోరి జరగడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురి అవుతున్నారు. సీసీ కెమెరాలు మాట అటు ఉంచితే, పట్టణంలో అర్ధరాత్రి పూట గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై వీఆర్వోలు చొరవ చూపాలి

పూతలపట్టు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కారంపై వీఆర్వోలు చొరవ చూపాలని తాసిల్దార్ గుర్రప్ప ఆదేశించారు. స్థానిక మండల ప్రజలు పెన్షన్లు కుల ధ్రువీకరణ పత్రం దారి సమస్య జనన ధ్రువీ కరణ పత్రం ఇల్లు మంజూరు రెవెన్యూ సమస్యల పై వినతిలు అందించారు. వీటిని ఆయా వీఆర్వోలను పిలిచి గ్రామ పంచాయతీలు ద్వారా పరిష్కరించాలని హెచ్చరించారు. ప్రజల నుండి సమస్యలపై అందించిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధ వహించి బాధ్యతతో పనిచేసి పూర్తి చేయాలని ఆదేశించారు. చేయని యెడల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## నెలరోజులైనా మెస్సులు తెరవరా...!

తిరుపతి విద్య ఫిబ్రవరి 5 ప్రభాత వార్త



ఎస్వీయూలో మెస్సులు పూర్తిగా తెరవాలని విద్యార్థులు తరగతులు బహిష్కరించి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రకాశం భవనంలోని ప్రిన్సిపాల్ ఆఫీస్ ఎదుట బుధ వారం ధర్నాకి దిగారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు నరేంద్ర, వినోద్ లు మాట్లాడుతూ వర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీలో విద్యార్థులకు రెండు మెస్సులు నిర్వహణలో ఉండగా కేవలం మొదటి ఏడాది విద్యార్థులకు మాత్రమే మెస్సు తెరిచి రెండవ సంవత్సరం విద్యార్థులకు హెచ్ బ్లాక్ లో ఉన్న మెస్సు తెరవకుండా, ఒక కిలోమీటరు దూరంలో ఉన్న ఈ బ్లాక్ మెస్సుకు పంపడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన ఉపకార వేతనాలు ఇవ్వకుండా పూర్తిగా మెస్ బిల్లులు చెల్లించాలని నిబంధనలు పెట్టడం సమంజసం కాదని ఆవేధన వ్యక్తం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ జోక్యం తీసుకుని తగుచర్యలు వెంటనే తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ధరాలో పరిశోధక విద్యార్థులు అశోక్ కుమార్, మాధవ్ కృష్ణ, ఎస్ఎఫ్ఎ నాయకులు వీరేష్, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాట్ ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

స్థానిక పట్టణంలోని శ్రీచైతన్య స్కూలు-1 బ్రాంచి విద్యార్థులు క్యాట్ ఒలింపియాడ్ పరీక్షలో క్యాష్ అవార్డు, మెడల్స్ సర్టిఫికెట్లు బహుమతులుగా సాధించారు. ఈ సందర్భంగా ఏజీఎం సురేష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు అన్ని రకాల ఒలింపియాడ్ పరీక్షలో తమ పాఠశాలవిద్యార్థులు ముందుంటారన్నారు. 21 మందికి మెడల్స్, 38 మందికి సర్టిఫికెట్లు అందించి వారిని ప్రిన్సిపాల్ శరవణ అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో అకడమిక్ కో-ఆర్డినేటర్ బాలాజీ, ఇన్‌చార్జి వరదరెడ్డి, జోనల్ డీన్ మోహన్, రూపావాణి, గాయత్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత మాజీ సర్పంచ్‌పై పెత్తందార్ల దాడి

కేవీపిఎస్ ఆందోళన

కేవీబిపురం., ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కేవీబిపురం మండలం అంజూరు పాళెంలో జరిగిన కుల దురహంకార ఘటన మరువక ముందే ఈ మండలంలో మరో సంఘటన చోటు చేసుకుందని కేవీపియస్ ఆందోళనకు దిగింది. బుధవారం కేవిబిపురం మండలంలోని మఠం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌పై కొందరు పెత్తందారులు దారుణంగా దౌర్జన్యానికి పాల్పడటం దారుణమన్నారు.ఈ దాడిలో మాజీ సర్పంచ్ వెంకటయ్యతో పాటు ఆయన సతీమణి పెంచులమ్మకు గాయాలు కాగా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నట్లు కేవిపియస్ బుధవారం ధ్వజమెత్తింది. వివరాలు పరిశీలిస్తే మండలంలోని మఠం గ్రామానికి చెందిన వెంకటయ్యకు ఎంపి రాజుల కండ్రిగ రెవెన్యూలోని సర్వే నెంబర్ 428/2లో 1.39 ఎకరాల ప్రభుత్వ దరఖాస్తు భూమి ఉన్నట్లు కేవిపియస్ నాయకులు వివరించారు.ఈ భూమిపై తన తల్లి పెంచులమ్మకు పట్టా కూడా ఉందని వివరించారు. అయితే పొలం పక్కనే ఉన్న గల్లా సుదర్శన్ కుటుంబంతో వెంకటయ్యకు వివాదం ఏర్పడినట్లు వివరించారు. సుదర్శనం కుటుంబం వెంకటయ్య వారిని పొలంలో దిగకుండా అడ్డుకుంటున్నారని వివరించారు. దాంతో మంగళవారం వెంకటయ్య సిపిఎం నాయకులతో కలసి కేవీబిపురం తహశీల్దార్‌కు సుదర్శనం కుటుంబంపై ఫిర్యాదు చేసారు. దాంతో ఆగ్రహించిన సుదర్శనం కుటుంబం బుధవారం ఉదయం పొలం వద్దకు వచ్చిన వెంకటయ్య దంపతులను కులం పేరుతో దూషించి దాడి చేసినట్లు వివరించారు.ఈ మేరకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దళితులను కేవిపియస్ నాయకులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య, గెడి వేణు, వెంకటేష్, ఎస్ఎఫ్ఐకి చెందిన గురవయ్యలు పరామర్శించారు. దళితులపై దాడి చేసిన అగ్రవర్ణాల వారిని అరెస్టు చేసి న్యాయం చేయాలని కోరారు.

## శ్మశాన వాటిక కబ్జాకు యత్నమా..?



**చంద్రగిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** శ్మశాన వాటికను కబ్జా చేసే ప్రయత్నమా అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి రూరల్ మండలం, సి.మల్లవరం పంచాయతీ ప్రజలకు చంద్రగిరి మండలం, తొండవాడ పంచాయతీ పరిధిలోని పేరూరు చెరువు కాలువకు ప్రక్కన శ్మశాన వాటికకు కొంత భూమిని కేటాయించారు. ఇందులో బుధవారం కొంతమంది కూలీలు ట్రాక్టర్‌ను తీసుకువచ్చి చెట్లను నరికివేస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న చంద్రగిరి తహశీల్దార్ శివరామ సుబ్బయ్య రెవెన్యూ సిబ్బంది ద్వారా ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చెట్లను నరికివేయమని ఎవరు చెప్పారని కూలీలను ప్రశ్నించగా సి.మల్లవరం సర్పంచ్ భారతి భర్త తిమ్మారెడ్డి చెప్పారని అన్నారని తెలిసింది. ఏపుగా పెరిగిన చెట్లను నరికివేయడమే తప్పు అయితే కేవలం చెట్లను నరికివేసి విక్రయించుకోవడమే లక్ష్యమా, లేక ఈ శ్మశాన వాటికను సైతం ఆక్రమించడమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సి.మల్లవరం టిడిపి నాయకుడు మనోహర్ చౌదరి స్పందిస్తూ ప్రజాప్రతిగా వుంటూ చెట్లను కాపాడవలసిన సర్పంచ్ దంపతులు స్వయంగా కూలీలను ఏర్పాటుచేసి నరికివేయడం దుర్మార్గమని అన్నారు. దీనిపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సురక్షిత ప్రయాణమే ప్రయాణీకుల భద్రత

తిరుపతి(రవాణ),ఫిబ్రవరి 5ప్రభాతవార్త:



రోడ్డుభద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం డిపిటిఓ జి.నరసింహులు, ఎంవిఐ అధికానాజ్ డిపి టిఓ కార్యాల యంలో సమావేశం నిర్వహిం చారు.ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్లు తో ప్రయాణీకుల భద్రతపై సూచనలు చేశారు. ద్విచక్రవా హనం నడిపేముందు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేట ప్పుడు సీటుబెల్ట్ ధరించాలని సూచించారు. ప్రమాదం జరిగిన పుడు క్షతగాత్రులను ఆస్పత్రికి తీసుకెళితే 5వేలు నగదు బహుమానం వస్తుందని తెలిపారు.

# నాడు ఏం చేసారు? నేడు ముసలి కన్నీరా?

బిసి విభాగం సమావేశం



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఐదేళ్ళ పాలనలో బిసిలను ముఖ్యంగా గీత కార్మికుల పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శించి ఆదుకోని వైకాపా నాయకుడు జగన్ రెడ్డి అని బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిసి విభాగం సమావేశంలో ధ్వజమెత్తారు.తెలుగుదేశం నాయకుడు నారాచంద్రబాబునాయుడు బిసిల పక్షపాతి అన్నారు.ఆయన మద్యం షాపుల కేటాయింపులో గీత కార్మికులకు రిజర్వేషన్ కల్పిస్తే ఓర్చుకోలేక కోర్టులను ఆశ్రయించారన్నారు. బిసి కులాల ప్రధాన శత్రువు మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర బిసి విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్.,యం ఉమేష్‌రావు విమర్శించారు. అణచివేతకు గురైన బిసిల మానసిక మనోవేధను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారికి అన్ని రంగాల్లోనూ,శాఖల్లోనూ,సంక్షేమంలో ఆదుకోవటానికి ప్రయత్నిస్తుంటే వారిని ఎదగనీయకుండా కోర్టులను ఆశ్రయించటం సిగ్గు చేటన్నారు. గీత కార్మికులకు ప్రత్యేకగా పదిశాతం మద్యం షాపులను కేటాయించటాన్ని వైకాపా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి జీర్ణించుకోలేక వారిపై తమ అనుచరులు న్యాయవాదులచే కోర్టుల్లో వ్యాజ్యం వేయించటం బిసిల పట్ల ఆయన విధానాలకు గుర్తింపు అన్నారు.ఈ కార్యక్రమాల్లో వన్నెకుల క్షత్రియుల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్‌రవి,నెమళ్ళూరు బుజ్జి మునిరాజాయాదవ్, కోట చంద్రశేఖర్, సయ్యద్ చాన్‌బాషా, సునీల్,భాస్కర్,మణి, శివ,సులేమాన్,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సంఘమిత్ర అప్‌డేట్‌గా సంఘాల రికార్డులను

ఆన్‌లైన్‌లో మదింపు చేయించాలి - డీపీఎంవో



కేవీబీ పురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కేవీబీ పురంలో స్త్రీ శక్తి భవనంలో డ్వాక్రా సంఘాల ఏపీఎం చంద్రకళ అధ్యక్షతన బుధవారం మండలంలోని సంఘాల సంఘమిత్రలచే సంఘాల యొక్క రికార్డులను సైతం ఆన్‌లైన్‌లో ఎక్కించుటకు ఏరియా కో-ఆర్డినేటర్, డీపీఎంవో వెంకటేశులు సంఘ మిత్రలతో సమావేశం నిర్వహించారు. మండలంలోని 33 వీవోలు, 33 సంఘమిత్రల ద్వారా సంఘాల పనితీరు రికార్డులను ఆన్‌లైన్‌లో ఎక్కించడంపై ఐబీ, డీపీఎంవో వెంకటేశులు వివరించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో డిఫాల్ట్ సంఘాలను, పేమెంట్‌లేని సంఘాలను ఆన్‌లైన్ కంప్యూటర్‌లో పెట్టేందుకు ప్రతి సీసీ, ఏపీఎంలు చొరవ చూపాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంఘమిత్ర కూడా అప్‌డేట్‌గా సంఘాల యొక్క రికార్డులను ఆన్‌లైన్‌లో మదింపు చేయించాలని కోరారు. ఏపీఎం చంద్రకళ మాట్లాడుతూ మండలంలో 1102 సంఘాలు ఆన్‌లైన్‌లో వీవోలు 33 మంది, 33 మంది సంఘమిత్రలు మొత్తం సంఘ సభ్యులు 11,020 మంది మహిళలు ఉన్నారని మండలంలో ఒక కోటి 50 లక్షల రూపాయలతో సంఘాలతో టర్న్ ఓవర్ జరుగుతుందని రొటేట్‌అవుతా ఉందని రీ పేమెంట్ సుమారు కోటి రూపాయలు జరగాల్సిందని మండలంలో సంఘాల అభివృద్ధి పథంలోనిర్వహించడం జరుగుతుందని ఏపీఎం తెలిపారు. అనంతరం ఐబీ యాక్టివిటీస్, బ్యాంకు లోన్స్, రికవరీ, రీ కలెక్షన్స్, తదితర అంశాలపై సంఘాలతో ఆన్‌లైన్‌లో ఎక్కించడం ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఐపీవో, డీపీఎంయూ వెంకటేష్, ఏపీఎంవో చంద్రకళ, సీసీలు సుబ్రహ్మణ్యం, సంఘమిత్రలు, వీవో లీడర్లు పాల్గొన్నారు.

# డ్యూటీలు సక్రమంగా చేయకపోతే విధుల నుంచి తప్పుకోవచ్చు

కేవీబీ పురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

డ్యూటీలు సక్రమంగా చేయకపోయినా, ప్రజలకు అందుబాటులో లేకపోయినా అటువంటి వారు విధుల నుంచి తప్పుకోవచ్చునని ఎంపీడీవో రాధారాణి హెచ్చరించారు. బుధవారం కేవీబీ పురం మండలంలోని తిమ్మసముద్రం, ఎంఎ రాజుల కండ్రిగ, పేరిందేశం, సచివాలయాలను బుధవారం ఎంపీడీవో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రతి సచివాలయాల్లో ప్రజలకు సేవలు అందించడం కాదు విధి నిర్వహణలో అసలత్వం వహిస్తే వారి విధుల నుంచి తప్పుకోవచ్చునని తెలిపారు.

# రైతుల సహకారంతోనే సమగ్ర రీసర్వే

డిఎస్ఎల్ఓ అరుణ్‌కుమార్



చంద్రగిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

రైతుల సహకారంతోనే రీ సర్వే సమగ్రవంతంగా పూర్తి కాగలదని డిఎస్ఎల్ఓ అరుణ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని ఏ.రంగంపేట, దోర్నకంబాల గ్రామాలలో మండల సర్వేయర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో విఆర్ఓలు, విలేజ్ సర్వేయర్‌లు రీ సర్వే చేస్తున్నారు. ఈ రీ సర్వే పనులను బుధవారం ఐఓఎస్ కృపాకర్, డిఐఓఎస్ చంద్రబాబు, తహశీల్దార్ శివరామసుబ్బయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు పూర్తి సహకరించాలని కోరారు. రీ సర్వేలో హెచ్చుతగ్గులపై ఎటువంటి పొరబాట్లకు అవకాశం లేకుండా రైతులను సమన్వయం చేసుకోవాలని అన్నారు.

# ప్రభుత్వ మద్దతు ధరకు

రైతులు,కౌలు రైతుల నుంచి ధాన్యం సేకరించాలి

*తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :*



ప్రభుత్వ మద్దతు ధరకు రైతులు, కౌలు రైతుల నుంచి ధాన్యం సేకరించాలని బీజేపీ,కిసాన్ మోర్చా రాష్ట్ర, జిల్లా నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి సురేంద్రనాథ్‌రెడ్డి,తిరుపతి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు నాగినేని నరసింహ ప్రసాద్ చౌదరి,నాయకులు ప్రకాష్‌నాయుడు, వెంకట సుధాకర్‌రాజు మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ.2,320లు ప్రభుత్వం నిర్ణయించగా కేవలం రూ.1800లు అతి తక్కువ ధరకు వరి ధాన్యాలను దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీని వలన రైతులు, కౌలు రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని బాధపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా రైతులు,కౌలు రైతులకు న్యాయం చేయాలని కోరారు.

# జీతాలు ఎప్పుడిస్తారు బాబూ...!

తిరుపతి విద్య ఫిబ్రవరి 5 ప్రభాత వార్త

ఎస్వీయూలో వేతన జీవుల అవస్థలు వర్ణనాతీతం.గత ఏడు నెలలుగా నెల ప్రారంభంలో జీతాలు అందిన దాఖలాలు లేవు. ఆరో తేదీ వస్తున్నా వేతనా అధికారులు వేతనాల ప్రస్తవన ఎత్తడం లేదని శాశ్వత, తాత్కాలిక, పెన్షన్ దారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచే ప్రతి నెల క్రమం తప్పకుండా ఒకటో తారీఖున వేతనాలు చెల్లిస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందంటూ ఉద్యోగులు మదన పడుతున్నారు. సకాలంలో జీతాలు అందక కుటుంబం నడవకపోగా, బ్యాంకు రుణాలు, ఈఎంఐల చెల్లింపులు వేధిస్తున్నాయని ఏమి చేయాలో పాలుపోని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నామని వర్సిటీలో ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. చిన్న, మధ్యతరగతి ఉద్యోగులు బంగారు నగలను తాకట్టు పెట్టి అవసరాలను తీర్చుకుంటున్నారు. మరికొందరు బయట వ్యక్తుల వద్ద వడ్డీకి అప్పు తెచ్చుకుని కుటుంబాన్ని పోషిస్తున్నారంటే వారి పరిస్థితి ఏ స్థాయిలో ఉందే అర్థమవుతోంది.

# నాగలాపురంలో జిల్లా కలెక్టర్ పర్యటన

నాగలాపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



నాగలాపురం మండలంలోని నారాయణరాజు కండ్రిగ, అల్లపుగుంట మధ్య భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న ద్వారకానగర్ వద్ద ఉన్న కాజ్‌వేని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరులు, ఎమ్మెల్యే ఆదిమూలంలు పరిశీలించారు. కాజ్‌వే పునర్నిర్మాణం కోసం పీఎంజీఎస్‌వై పథకం కింద 12 కోట్లు మంజూరు చేశామని, ఇప్పటికే టెండర్లు వచ్చాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. అలాగే సురుటుపల్లి శివాలయాన్ని సందర్శించి, ఆలయం గురించి పూర్తి వివరాలను సేకరించారు. ఆలయ కమిటీ సభ్యులు చుట్టు పక్కల వీధుల్లో సీసీ రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని అభ్యర్థించారు. దీనికి స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పోలీసులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గుండె పోటు విషయంలో అప్రమత్తంగా వుండాలి

పుత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త




గుండె పోటు విషయంలో అప్రమత్తంగా వుండాలని స్థానిక ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణకాంత్ అన్నారు. గుండె పోటు లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం ఆస్పత్రిలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛాతి నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మిక ఆయాసం, గుండె దడ, స్పృహ కోల్పోవడం వంటివి గుండె జబ్బు లక్షణాలని తెలిపారు. గుండె పోటు వచ్చిన మొదటి గంటలో 108కి ఫోన్ చేస్తే వారు సమీపంలోని ప్రభుత్వాస్పత్రికి తీసుకెళతారని తెలిపారు. వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి మొదటి గంటలోనే రూ. 45,000 వేలు విలువ చేసే టెనెక్టిప్లెస్ ఇంజక్షన్ ఉచితంగా అందించి ప్రాణాలు కాపాడతారన్నారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా గుర్తింపు పొందిన ప్రైవేటు ఆస్పత్రుల్లో కూడా యాంజియోప్లాస్ట్, బైపాస్ సర్జరీలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అశోక్‌వర్ధన్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ ఉదయ్, డాక్టర్ ప్రకాశ్, హెడ్ నర్స్ దిల్షాద్, సీనియర్ ఫార్మసిస్ట్ అన్నాదొరై తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి తల్లీబిడ్డ పోషకాహారం తీసుకోవాలి - సీడీపీవో



విజయపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

ప్రతి తల్లి, బిడ్డ పోషకాహారం తీసుకోవాలని సీడీపీవో కృష్ణవేణి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మాధవరం అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ గ్రోత్ మానిటరింగ్ గురించివివరించారు. గర్భిణీలు ఎలాంటి పోషకాహారం తీసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త ఉమ పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ద్రోహం

సత్యవేడు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



సత్యవేడు నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్‌లో నిధులు ఇవ్వకుండా ద్రోహం చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి ఖండిస్తూ బుధవారం నిరసనగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల నకలను సత్యవేడు గాంధీ విగ్రహం వద్ద దగ్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు దాసరి జనార్దన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వానికి రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన పార్టీలు మద్దతు ఇస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసి అన్యాయం చేస్తున్నారని మండి పడ్డారు. విభజన హామీలు, ప్రత్యేక హోదా కాని, అమలు చేయకపోగా పోలవరం ప్రాజెక్టుకు, అమరావతి రాజధాని నిర్మాణానికి అరకొర నిధులు అది అప్పు రూపంలో కేటాయిస్తూ రాష్ట్రాన్ని మరింత ఉప్పుల ఊబిలో నెట్టేశారని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు మునస్వామి, రైతు సంఘం నాయకులు కృష్ణయ్య, శీను, ఆటో కార్మికులు బాబు, అలిమేలు, మంజుల, బుజ్జమ్మ, మోహన్‌బాబు, శేఖర్, అంకయ్య, దినేష్, శ్రీనివాసులు, పుష్ప, విద్య, మహి, గౌరి తదితరులు పాల్గొన్నారు.

# దాసుకుప్పం పీహెచ్‌సీ కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

సత్యవేడు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



సత్యవేడు మండలం దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బాలకృష్ణ నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఇమునైజేషన్ అధికారిణి అధికారి శాంతకుమారి, జిల్లా టీబీ లెప్రసీ అధికారిణి పద్మావతితో కలసి ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగింది. ప్రధానంగా ఓపీ, డెలివరీ కేసులకు సంబంధివంచిన రికార్డులను డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్ పరిశీలించారు. అలాగే రక్త పరీక్ష గది, మందులు గది, డెలివరీ గదులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులకు అధికశాతం పేద రోగులు వస్తుంటారన్నారు. పైగా సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో దాసుకుప్పం వైద్యులు గుణశేఖర్, మురళీకృష్ణ, ఎంపీహెచ్‌వో సుబ్రహ్మణ్యం, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి రూ.2.50 లక్షలు మంజూరు

వడమాలపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



వడమాలపేట మండలం ఎస్వీ పురంకు చెందిన దొమ్మరాజు గిరీష్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2.50 లక్షలు మంజూరైంది. ఎస్వీ పురం మాజీ సర్పంచ్ చెంగల్రాజు కుమారుడు గిరీష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆస్పత్రిలో 2.50 లక్షల రూపాయలు ఖర్చు కాగా ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చొరవతో దానిని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించారు. ఈ చెక్కును ఎమ్మెల్యే బుధవారం ఎస్వీ పురం గ్రామానికి వెళ్లి గిరీష్‌కి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ధనంజయులునాయుడు, శేషాద్రి యాదవ్, వెంకటయ్య, మునిశేఖర్, శేఖర్‌నాయుడు, శంకర్‌రాజు, శివ రాయల్, నాగభూషణం రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సహకారంతోనే సమగ్ర రీసర్వే



డిఎస్ఎల్ఓ అరుణ్‌కుమార్

చంద్రగిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

రైతుల సహకారంతోనే రీ సర్వే సమగ్రవంతంగా పూర్తి కాగలదని డిఎస్ఎల్ఓ అరుణ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని ఏ.రంగంపేట, దోర్నకంబాల గ్రామాలలో మండల సర్వేయర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో విఆర్ఓలు, విలేజ్ సర్వేయర్‌లు రీ సర్వే చేస్తున్నారు. ఈ రీ సర్వే పనులను బుధవారం ఐఓఎస్ కృపాకర్, డిఐఓఎస్ చంద్రబాబు, తహశీల్దార్ శివరామసుబ్బయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు పూర్తి సహకరించాలని కోరారు. రీ సర్వేలో హెచ్చుతగ్గులపై ఎటువంటి పొరబాట్లకు అవకాశం లేకుండా రైతులను సమన్వయం చేసుకోవాలని అన్నారు.

# అబాకస్ పోటీల్లో ఆర్‌సిపి గురుకులం విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



తిరుపతి జిల్లా స్థాయిలో విశ్వం ఎడుటెక్ నిర్వహించిన అబాకస్ వేదిక మ్యాథ్స్ పోటీ పరీక్షల్లో శ్రీకాళహస్తి పట్టణానికి సంబంధించిన ఆర్‌సిపి పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి కే.సునీల్ మ్యాథ్స్ వ్యాల్యూమ్1లో ద్వితీయ బహుమతిని సాధించారు. అలాగే బిపి అగ్రహారంలో ఉన్న ఢిల్లి పబ్లిక్ స్కూల్‌లో నాల్గవ తరగతి చదువుతున్న పి.లాస్య జూనియర్ లెవల్ వన్‌లో గెలుపొందారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఎడటెక్ సంస్థ బహుమతులు అందజేసారు. గెలుపొందిన విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ కె.వి.ఢిల్లిబాబు, ప్రధానోపాధ్యాయులు జే.సుప్రజ, ఉపాధ్యాయులు నాగేశ్వరి, షకీలా,బాబు, ప్రశాంత్, అరుణ, రేవతిలు విద్యార్థులకు అభినందించారు.

# శివరాత్రి ఉత్సవాలకు అటంకం లేకుండా సహకరించండి:

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 21నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతున్నాయని ఉత్సవాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా వ్యాపారస్తులు సహకరించాలని డివైయస్‌పి నరసింహామూర్తి కోరారు. బుధవారం సాయంత్రం శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, డివైయస్‌పి నరసింహామూర్తి, మున్సిపల్ కమిషనర్ బి.యస్ గిరికుమార్,టిపిఓ శారద,సిఐ డి.గోపి వారి సిబ్బంది కలసి పెండ్లి మండపం సర్కిల్ వద్ద పరిశీలించారు. రికార్డుల ప్రకారం రోడ్డు ఎంత ఉ ందో కొలిచి చూసుకున్నారు.కాలువకు ముందు వచ్చిన అన్ని కట్టడాలను తొలగించాలన్నది పోలీసుల ప్రతిపాదన.ఈ మేరకు ప్రస్తుతం ఉత్సవాలున్న దరిమిలా ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి వాస్తవ పరిస్థితి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో 13 రోజులు పాటు స్వామి అమ్మవార్ల ఉత్సవాలు, గ్రామోత్సవం ఉంటుంది.ఈ సమయంలో అడ్డదిడ్డంగా ఉంటే ఇబ్బందిగా ఉంటుందని భావిస్తున్నారు.అయితే ఆక్రమణల తొలగింపుకు ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి సుముఖత చూపలేదు. మరో సారి పరిశీలిస్తామని సూచించారు

# పేదలకు న్యాయం కోసం పోరాడుదాం

జిల్లా అధ్యక్షునికి సన్మానం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



సమాజంలో నిరుపేదలపై వారికి అపద వస్తే ఆదుకుంటామని,కష్టాలు ఏర్పడితే కలసి పోరాడుదామని జాతీయ మానవహక్కుల కౌన్సిల్ తిరుపతి అధ్యక్షుడు అబ్దుల్ కలాం అన్నారు. బుధవారం శ్రీకాళహస్తిలోని కౌన్సిల్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ అధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతిజిల్లా అధ్యక్షులుగా ఒరెండవ సారి ఎన్నికైన అబ్దుల్ కలాంను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో నిరుపేదల పక్షాలన పోరాడే వారు కరువయ్యారన్నారు. అలాంటి వారికి చేదోడుగా హ్యూన్‌రైట్ పని చేస్తుందన్నారు. ప్రభుత్వం పరంగా చోటు చేసుకునే సమస్యల పరిష్కారానికి తాము అండగా ఉంటామన్నారు. ఇక సంస్థ తరఫున ప్రజలకు మానవ హక్కులకు సంబంధించి అవగాహన కల్పించుటకు గ్రామస్థాయి నుంచి పోరాటాలు సాగిస్తామన్నారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఇన్‌చార్జి అకరం,రాష్ట్ర కార్యదర్శి విష్ణు,షేక్ మీర్జాం సాహెబ్, షేక్ ఇస్మాయిల్ పట్టణ సభ్యులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతగా మాధవరం టీం

విజయపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

క్రికెట్ విజేతగా మాధవరం టీం నిలిచింది. వారం రోజుల పాటు మండలంలోని మాధవరంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీలో 30 టీంలు పాల్గొంది. విజేతగా నిలిచిన టీంకు పాండ్యన్ రూ.10వేలు నగదు బహుమతి అందించారు. రన్నర్‌గా నిలిచిన మంగళం టీంకు రూ.5వేలు నగదును వేణు అందించారు. కార్యక్రమంలో పలువురు క్రికెట్ టోర్నీ సభ్యులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

# సిఎం చంద్రన్న, మంత్రి లోకేష్ మాట శిరసావహిస్తా

ఎమ్మెల్యే ఆదిమూలం ఇంచార్జీ కోసం కుట్ర పన్నుతున్నారు

పరువుకు నష్ట కలిగించే వారిపై దావాకు సిద్ధం



*నారాయణవనం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :* రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ బిక్షతో తాను సత్యవేడు ఎమ్మెల్యేగా రెండవసారి ఎమ్మెల్యేగా గెలవగలిగానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో వైసీపీలో వున్న ఓ పెత్తాందారీ తనకు ఎమ్మెల్యే సీటు రాకుండా అడ్డుకోవడం జరిగిందని, చివరకు తనకు అదే పార్టీలో ఎంపి సీటు కేటాయించినా వద్దనుకొని వదులుకున్నానన్నారు. అలాంటి కష్ట సమయంలో చంద్రబాబు, లోకేష్‌లు తనపై ఎంతో నమ్మకం వుంచుకొని సత్యవేడు టిడిపి సీటును అందించారని గుర్తు చేశారు. ఓ పక్క వైకాపా, మరోపక్క టిడిపిలోని మరోవర్గం నాయకులు చెరకు గుర్తుపై పోటీ చేసిన యాతాటి రమేష్‌బాబుతో కుమ్మకై తనను ఓడించడానికి ప్రయత్నం చేసినా, చివరకు సత్యవేడు ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. ఎమ్మెల్యేగా గెలవడంతో జీర్ణించుకొని కొంతమంది వైకాపా నేతలు, చెరుకు గుర్తుకు పని చేసిన టిడిపి రెబెల్ నేతలు ఎలాగైనా పగ తీర్చుకోవాలనే నెపంతో చేసిన కుట్రలు ప్రజలందరికి తెలుసన్నారు. నిత్యం ఏదో ఒక రూపంలో నా వ్యక్తిగత జీవితంపై కుటుంబసభ్యులపై సోషియల్ మీడియా ద్వారా అవమానాలు చేస్తున్నారని మండిపడ్డారు. తనపై, తన కుటుంబసభ్యులపై సోషల మీడియా ద్వారా దాడికి పాల్పడే వారిని గుర్తించి పరువు నష్టదావాకు వెనుకాడబోనన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తనకు ఓటు వేసిన వారికి ఓటు వేయకపోయిన వారందరికి ఎమ్మెల్యేగా అన్ని పనులను చేయించా నన్నారు. ఇకపై ప్రతి మండలంలో పర్యటిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు టిడిపి నేతలు మస్తాన్‌యాదవ్, డి ఇళంగోవన్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, ఆర్‌డి ఏకాంబరం, పి గోవిందస్వామి, ఎన్ భాస్కరన్, కెఎస్‌రవి, ఎస్‌ఎం సురేష్, రవి, పార్థిబన్, మురళి, బాలాజీ, మణి, రాజశేఖర్‌యాదవ్, అశోక్‌యాదవ్, పుట్టయ్య, మమేష్, నాగరాజు, కన్నెప్ప, రూకేష్, భారీ స్థాయిలో నేతలు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గాంధీపురం పంచాయతీ కార్యదర్శిగా లతశ్రీ బాధ్యతలు స్వీకరణ

తిరుపతిరూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ మండలం గాంధీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా లతశ్రీ బుధవారం బాధ్యతలు చేపట్టారు. చంద్రగిరి మండలం నరిసింగాపురం పంచాయతీ కార్యదర్శిగా ఉన్న లతశ్రీ డిప్యూ టేషన్‌పై గాంధీపురం పంచాయతీ కార్యదర్శిగా బదిలిపై వచ్చారు. లతశ్రీకి గాంధీపురం టిడిపి అధ్యక్షుడు ధనంజయ రాయల్, ఎలుకా ధనంజయయాదవ్, కలకడ కిష్టయ్య, రమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. గాంధీపురం పంచాయతీలో పారదర్శక పాలనకు తమవంతు సహకారం అందిస్తామని కార్యదర్శికి తెలిపారు. టిడిపి నాయకులు ఐక్యతతో పంచాయతీలో అభివృద్ధికి సహకరిస్తామని ధనంజయ రాయల్ తెలిపారు.

# సిఆర్ఎస్‌లో ఆస్టర్ నారాయణాద్రి మెగా ఉచిత వైద్య శిబిరం

రేణిగుంట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



రేణిగుంట ( తిరుపతి) సిఆర్ఎస్ నందు ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి ఆధ్వర్యంలో పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు బుధవారం ఉచితంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి వచ్చిన విశ్రాంత ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు బిపి, వెయిట్, షుగర్, గుండె సంబంధిత ఈసీజీ టెస్టులను నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 60 సంవత్సరాలకు చేరువులో ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్య శిబిరాన్ని క్యారేజ్ వర్క్ షాప్ సి డబ్ల్యూ ఎం దైవ సహాయం ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగ సంఘం(పెన్షనర్స్ అసోసియేషన్) అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కార్యదర్శి విజయ్ కుమార్, గజపతి నాయుడు, కేకే రెడ్డి, కృష్ణదాసు, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు, ఆస్టర్ నారాయణద్రి ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో ఆంధ్రకు మొండి చేయి..

రేణిగుంట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల ఆంధ్రకు మిగిలింది మొండి చేయి మిగిలిందని వామపక్ష పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేణిగుంట అంబేద్కర్ సర్కిల్ వద్ద కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా వామపక్షాలు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్ వల్ల కార్మికుల తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్పై కూటమినేతలు నోరు మెదపడం లేదని అన్నారు. లేబర్ కోడ్‌పై కార్మికులు, కార్మిక నాయకులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ రేణిగుంట శాఖ కార్యదర్శి ఈశ్వరమ్మ, రూరల్ కార్యదర్శి సెల్వరాజ్, హరినాథ్ సిపిఎం సీనియర్ నాయకులు దిలీప్ భాషా, కృష్ణ, మునుస్వామి, పద్మమ్మ, సిడబ్ల్యూసి హమాలీ యూనియన్ సిఐటియు నాయకులు శివ, నాగూర్ భాష, విజయ్, ఆశీర్వాదం, రమణయ్య, సిపిఐ పార్టీ నాయకులు తులసి రాజన్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన చైర్మన్

పాకాల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



పాకాల స్థానిక ప్రభుత్వ హై స్కూల్ నందు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని ఎస్ ఎం సి చైర్మన్ పాత గుంట ముని ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల నందు మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలపై విద్యార్థులు అడిగి తెలుసుకొన్నారు. తదుపరి మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న గుత్తేదారిని పిలిపించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని పరి సుభ్రమైన మంచినీరు అందించాలని ఎప్పటికి కప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ రావిళ్ళ మోహన్ బాబు, కలికిరి నారాయణస్వామి, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 132 కెవి సబ్‌స్టేషన్ మరమ్మతులు

తొట్టంబేడు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలంలోని 132 కె వి సబ్‌స్టేషన్ మరమ్మత్తులకు నోచుకోవటంతో గురువారం మధ్యాహ్నం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందన్నారు. శ్రీకాళహస్తి సబ్‌స్టేషన్ నందు గ్రీన్ ప్యానెల్ కండక్టర్ మరమ్మత్తులకు గురైందని ఇఇ చిన్నరెడ్డెప్ప తెలిపారు. దానిని మార్చారు. దాంతో ఎంఆర్ఓ,ఎంపిడిఓ, సాయిబాబా గుడి, ఎల్ఐసి కాలనీ, ఈదుల గుంట, రామచంద్రాపురం, శాంతి పురం, చిట్టత్తూరు, శివనాథపురం, లక్ష్మీపురంలలో గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని రెడ్డెప్ప వివరించారు.

# ఆర్‌టిసి సమన్వయ లోపం ప్రయాణికుల పాలిట శాపం

పాకాల, పిబ్రవరి 5, ప్రభాతవార్త



పాకాల మీదు గా పీలేరు కు బస్సు సౌక ర్యం కల్పించమని ఆర్టీసీ అధి కారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు అని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తిరుపతి నుంచి పీలేరుకు వెళ్లే కొన్ని బస్సు సర్వీసులను పాకాల మీదుగా పీలేరుకు నడపవలసినదిగా ఆర్టీసీ అధికారులను స్థానిక ప్రజలు చాలాసార్లు కోరినప్పటికీ కూడా అటు వైపు నుంచి స్పందన కరువైంది. పాకాలకు ఆర్ టి సి డిపో లేకపోవడం పక్క డిపోలపై ప్రజలు ఆధారపడి ఉండటం మరోవైపు అధికారుల ఆదాయం తెచ్చే మార్గాలు ముందు కనిపిస్తూ ఉన్నప్పటికీ కూడా అధికారుల సమన్వయ లోపం వలన ప్రజల ప్రయాణానికి శాపంగా మారి పీలేరు ప్రయాణం భారమైపోతోంది. ఇప్పటికైనా స్పందించి కూటమి ప్రభుత్వ పాలనలోనైనా నూతన బస్సు సర్వీసులు ఏర్పాటు దిశగా ఆర్టీసీ వారు నిర్ణయం తీసుకుంటారని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

IN THE COURT OF
ADDL. CIVIL JUDGE(SENIOR DIVISION) OF CHITTOOR
I.P.No.22 of 2024
Between
**M.Krishnamoorthy,** S/o M.Chinnabba Naidu,R/at 194 Venkatapuram Village,Narigapalli Post, Chittoor Mandal & District
....Petitioner
**M.Jagannadha Naidu & others**
,,,Respondents
**NOTICE TO THE RESPONDENTS**
To:
**1)M.Jagannadham Naidu,** S/o Ramachandra Naidu, R/at 194 Venkatapuram Village, Narigapalli Post, Chittoor Mandal & District
**2)D.Bhaskar Boyudu,** S/o D.Narasimhulu Boyudu,R/at Nallappa Naidu Kandiga Village, Gandlapalli Post,Chittoor Mandal & District
**3)N.Reddeppa Naidu,** S/o N.Jayaram Naidu,R/at Thimmasanipalli Village,Anupalli Post, Yadamari Mandal, Chittoor District
**4)T.Balaji,** S/o Tholaiah, R/at 194 Bandapalli Village,Narigapalli Post, Chittoor Mandal & District
**5)N.Narasimhulu Boyudu,** S/o Subramanyam Boyudu, R/at G.JK.Puram Village, Gandlapalli Post, Chittoor Mandal & District
**6)Nagaraju Boyudu,** S/o Jaya Boyudu, R/at Nallappanaidu Kandiga Village,Gandlapalli Post, Chittoor Mandal & District
**7) K.Kanchana,** W/o K.Sudhakar Naidu, R/at Indiramma Colony, Chittoor Mandal & District
**8) N.Ganesh,** S/o N.Munaswamy Naidu,R/at Samanatham Village, Puthalpattu Post & Mandal, Chittoor District
**9)Murali, S/o Sunil,** Thulasi Jaggery Mandi, Mandi Street, High Road, Chittoor Town & District
Sir/Madam,
Please take notice that the above named petitioner filed the above I.P. as against all of you to declare him as an Insolvent and the above I.P. is posted to **13-03-2025** for your appearance before the said court. Please be present on the said date at about **10.30 a.m.** either in person or through an advocate and to raise objections if any, failing which the matter will be decided exparte in your absence.
**Sd/- C.SUBRAMANYAM,**
Advocate for Petitioner
Place: Chittoor Date: 04-02-2025

## వరిలో అగ్గి తెగులు నివారణ చేపట్టాలి : ఏడిఏ



వెంకటగిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : వరి పంటలో అగ్గి తెగులు సోకి ఉంటే నివారణ చర్యలు చేపట్టాలని ఏడిఏ డాక్టర్ ఎం.నాగార్జునసాగర్ రైతులను సూచించారు. జీలకర మసూరి, ఆర్ఎన్ఆర్ 15048 వరి పంట రకంలో తెగులు సోకే ఉందని తెలిపారు. ఎక్కడ పంటకు 120 గ్రాముల ట్రై సైక్లోజ్ మందును పిచికారి చేయాలని సూచించారు. తెగులుఉధృతంగా ఉన్నప్పుడు ఉన్నప్పుడు 600 ఎంఎల్ కాసుగా మై సెల్లు పిచికారి చేయాలని తెలిపారు. రైతులు అగ్గి తెగులు నివారణ చేపట్టాలని తెలిపారు.

# గూడూరు డివిజన్

## స్వర్ణముఖి నదిలో యువకుడు మృతి!

వాకాడు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామంలోని బుధవారం గేలం ద్వారా చేపలు పట్టుటకు వెళ్లి నది ఒడ్డు మీదా నుండి జారి పడి యువకుడు మృతి చెందారు. వివరాలకు వెళ్లితే వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఇన్నమాల సుకుమార్ (27) ప్రమాదవశాత్తు నీటి గుంటలో మునిగిపోయి మృతి చెందారని తెలిపారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## పాఠశాలకు గ్యాస్ సిలిండర్ వితరణ



తడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: తడ పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గ్రామస్తులు బుధవారం గ్యాస్ సిలిండర్‌ను వితరణగా ఇచ్చారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వండటానికి ఉపయోగించే గ్యాస్ సిలిండర్ ఒక్కటే ఉండటంతో ఇబ్బందిగా ఉండటంతో గ్రామపెద్దలను పాఠశాల ఉపాధ్యాయులు కోరడంతో వారు స్పందించారు. ఈ మేరకు బుధవారం ఒక గ్యాస్ సిలిండర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రావు, ఎస్ఎంసి చైర్మన్ వకృద్దీన్, గ్రామపెద్దలు రాము, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పో గోడపత్రికల ఆవిష్కరణ



గూడూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడి అశువులు బాసిన అమరవీరులు, మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని దువ్వూరు రమణమ్మ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు అన్నారు. బుధవారం ఆ కళాశాలలో ప్రముఖ చరిత్ర పరిశోధకులు నసీర్ అహ్మద్ సౌజన్యంతో ఈ నెల 8, 9 తేదీలలో ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పో నిర్వహణ కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డీఆర్‌డబ్ల్యు కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణంలో స్కూళ్లు, జూనియర్ ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు వీక్షించి చరిత్రను తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డబ్ల్యూ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ గాయత్రి, ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పో నిర్వహణ కమిటీ సభ్యులు నాసిన భాస్కర్ గౌడ్, ఎండీ. అబ్దుల్ రహీం, షఫీ మోలానా, షేక్ కాలేషా, జీ. శశి కుమార్, ఎండీ. జీలానీబాష, షంషాద్ ఖాన్, షేక్ జమాలుల్లా, యస్థాని భాయ్, షేక్ హాషీం, షేక్ ఇలియాజ్, షేక్ హాషిమి, ఎండీ. ఇబ్రహీం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో హిమచల్ ప్రదేశ్ సిఎం పూజలు



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని సేవలో బుధవారం హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి జయరాం ఠాకూర్ కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఇఒ టి.బాపిరెడ్డి ఆదేశాలతో పిఆర్ఓ రవి,టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్‌లు స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. గతంలో కూడా జయరాం ఠాకూర్ కుటుంబ సభ్యులతో వాయులింగేశ్వరుని సేవలో పాల్గొన్నారు. ఆయనకు మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. కోలా ఆనంద్‌కుమార్ స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

## గణనాధుని సన్నిధిలో కేరళ ట్రావెన్‌కోర్ సంస్థానం రాణి



కాణిపాకం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కేరళ ట్రావెన్‌కోర్ సంస్థానం రాణి శ్రీలక్ష్మీబాయి బుధవారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆమెకు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రధాన అర్చకులు గణేష్ గురుకుల్‌లు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆమె స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆమెకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.ఆమె వెంట ఆలయ మాజీ చైర్మన్ ఎ.మోహన్ రెడ్డి, ఆలయ సూపరెండెంట్‌లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజినాయుడు, స్థానిక వైకాపా నాయకులు చరణ్‌రెడ్డి, దిగువమాఘం కుంటముక్కల కుమార్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వరసిద్ధుని సేవలో స్వర్ణ భారత్ ట్రస్ట్ చైర్మన్ దీపా వెంకట్



కాణిపాకం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కుమార్తె స్వర్ణభారత్ ట్రస్ట్ చైర్మన్ దీపా వెంకట్ బుధవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆమెకు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా వారు పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు వెళ్లే తూమును పూడ్చేస్తున్నారు!

### -450 ఎకరాల పంటపొలాలు పూర్తిగా మునిగిపోయే పరిస్థితి



చిల్లకూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: పంట పొలాలకు సాగునీరు వెళ్లే తూమును ఆ ప్రాంతంలో పొలాలను కొన్న కొందరు చదును చేసుకునేందుకు జేసీబీ, టిప్పర్ల ద్వారా మట్టినితోలి, చదును చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా చేయడం వలన తూము పూడిపోయి సుమారు 450 ఎకరాల పంటపొలాలు చెరువునుండి వచ్చే నీరు వెళ్లేదానికి మార్గం లేక పూర్తిగా మునిగిపోయే పరిస్థితి ఏర్పడు తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ రెవెన్యూ, ఇరిగేషన్ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, తగు చర్యలను తీసుకోవాలని చిల్లకూరు గ్రామ రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిల్లకూరు పట్టాభిరామ్‌రెడ్డి,కొండారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికలకు 22 మంది విద్యార్థులు



కోట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు ప్రముఖ ఇన్ఫోసిస్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. ఇందులో భాగంగా ఆన్‌లైన్‌లో రాత పరీక్షలు నిర్వహించగా, 230 మందికి గాను 44 మంది టెక్నికల్ రౌండ్‌కు ఎంపికయ్యారు. 44 మంది విద్యార్థులకు టెక్నికల్, హెచ్‌ఆర్ రౌండ్, ముఖా ముఖి నిర్వహించారు. చివరి రౌండ్‌లో 22 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి వార్షిక వేతనం 3.6 లక్షలు ఉంటుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను బుధవారం ఆయన అభినందించారు. ప్రాంగణ ఎంపికల అధికారి డాక్టర్ ఎన్.కిషందర్, వారి బృంద సభ్యులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఖ్య ఉంటేనే ప్రభుత్వ పథకాలు

కోట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : రైతులకు మరిన్ని సేవలు అందించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మండల వ్యవసాయాధికారి నిరంజన ్కుమార్ చెప్పారు. బుధవారం ఆయన కోటలో విలేఖరులతో మాట్లాడుతూ ఆధార్ తరహాలో ప్రతి రైతుకు 14 సంఖ్యలతో కూడిన విశిష్ట గుర్తింపు (యూనిక్ కోడ్) కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఇది నమోదయిన వారికే కేంద్రప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. అన్నదాత సుఖీభవ, వ్యవసాయ పరికరాలు, రాయితీ పంట నష్ట పరిహారం అర్హులకు చేరేలా ఉపయోగపడుతుందన్నారు. సాగునీటి సమస్యలు, తెగుళ్లు, వ్యవసాయ సలహాలను అధికారుల నుంచి నేరుగా తెలుసుకోవచ్చని తెలిపారు. రైతు సేవా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవచ్చని, ఆధార్ నంబర్‌తో అనుసంధానించి చరవాణి నంబర్, పట్టాదార్ పాస్‌పుస్తకం తీసుకొని ఆర్ఎస్‌కెకి వెళితే సిబ్బంది ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తారని పేర్కొన్నారు. ప్రతి రైతు ఈ విశిష్ట సంఖ్యను తీసుకోవాలని ఆయన సూచించారు.

## కార్మికులకు దుస్తులు పంపిణీ



సూళ్లూరుపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : దివంగత నేత, సీనియర్ నాయకులు, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ బద్దెపూడి వేణుగోపాల్‌రెడ్డి వర్ధంతిని ఆయన అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బైరి పార్ధసారధిరెడ్డి, డాక్టర్ సాయిబాబా, పొన్నా కాటయ్య, అయితా శ్రీధర్, బూరగ మనోహర్, మల్లి శ్రీనివాసులు, కొండూరు జనార్ధన్, జెట్టి వేణుయాదవ్, సుంకర ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు



సూళ్లూరుపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమంత్‌రెడ్డిని భారీ గజ మాలలతో సత్కరించారు. బర్త్ డే కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి అభిమానులు సంబరాలు చేసుకున్నారు. పలువురు నేతలు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు శ్రీమంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళత్తూరు శేఖర్‌రెడ్డి, శరత్‌గౌడ్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను కుదించడం తగదు



సూళ్లూరుపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : కేంద్రప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించి హక్కులను కాలరాస్తూ తీసుకున్న నిర్ణయం ఎంత మాత్రం సమంజసంగా లేదని సీఐటియు నాయకులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గెజిట్ పత్రాలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సూళ్లూరుపేట సిఐటియు వర్కర్స్ అండ్ ఎంప్లాయిర్స్ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి లక్ష్మయ్య అధ్యక్షత వహించి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు సమ్మె సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను సాధించుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 11, 12, 13 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సూళ్లూరుపేట మున్సిపల్ కార్మికుల కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షునిగా చిన్నిబాబు, కార్యదర్శిగా వెంకటరత్నం, ఉప కార్యదర్శిగా బాలయ్య, కోశాధికారిగా కల్యాణ్, మహిళా సభ్యులుగా జయప్రద, అల్లెమ్మ, వెంకటలక్ష్మి, ఆరుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అల్లెయ్య, పద్మనాభయ్య, సాంబశివయ్య, చెంగయ్య, కరీం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సమక్షంలో టిడిపి చేరిన వైసిపి నాయకురాలు



బాలాయపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు రాయిదేవిక చౌదరి సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. విజయవాడలోని సీఎం నివాసంలో చంద్రబాబు నాయుడు, లోకేష్‌ల సమక్షలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మండలంలో టిడిపి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని తనకు సీఎం చెప్పాడని ఆమె వరించారు.

## ఎయిడ్స్ వ్యాధి బాధితులకు పౌష్టికాహారం పంపిణీ



వెంకటగిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్య ంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు పేద ప్రజలందరూ దేవుళ్ళుగా భావిస్తున్న డాక్టర్ సిఆర్ రెడ్డి పేరు మీద డా. సిఆర్.రెడ్డి ఆరోగ్య సంజీవని అనే కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ జనార్ధన్‌రెడ్డి డాక్టర్ రోహిణిల సంపూర్ణ సహాయ సహకారాలతో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల జీవన ప్రమాణాలు పెంచడం కోసం ఎయిడ్స్ వ్యాధి బాధితులు అయిన 30 మందికి ప్రతినెల పౌష్టికాహారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాస్పిటల్ సూపర్డెంట్ జరీనా బేగం, నెల్లూరు నెట్వర్క్ ప్రెసిడెంట్ వి.నీరజ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, హెడ్నర్స్ గౌరీ, ప్రగతి కుటుంబ సభ్యులు రిటైర్డ్ ఎస్పై ప్రభాకర్, వాచ్ షాప్ రాము, కెఆర్ఎం, పోతిరెడ్డి పెంచలయ్య, తూపిలి యశ్వంత్, కోట వెంకటేశ్వర్లు, సంచి ముని ప్రసాద్, కృష్ణారెడ్డి, నాగేంద్ర హాస్పిటల్స్ సిబ్బంది సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ప్రజల కడుపు కొట్టే విధంగా కేంద్ర బడ్జెట్




గూడూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని సిపిఎం పార్టీ గూడూరు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గూడూరు టవర్ క్లక్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ రంగంలో ఎరువులు సబ్సిడీ పేరుతో రైతులకు ఇస్తున్న 17 వేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్లో తగ్గించడానికి తీవ్రంగా ఖండిస్తున్నారు. పీఎం కిసాన్ యోజన గురించి పూర్తిగా అసలు ఊసే లేదు అసలు ఊసే లేదు అలాగే విశాఖ ఉక్కు పరిశ్రమ గత బడ్జెట్లో 8000 కోట్లు కేటాయించింది కానీ ఈ బడ్జెట్లో కేవలం 3000 కోట్లు కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. అలాగే రాష్ట్రానికి 50 లక్షల కోట్లు పైగా బడ్జెట్ ప్రవేశ పెడితే దానిలో కనీసం వైద్య రంగానికి కేవలం 1.8 శాతం కేటాయించడం దుర్మార్గమన్నారు. అనంతరం బడ్జెట్ కాగితాలను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నియోజకవర్గ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పి శ్రీనివాసులు, ఎస్ సురేష్, జిలానీ, వెంకట రామిరెడ్డి, ప్రసాద్, రమణయ్య, శంకరయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ కమిటి చైర్మెన్ల రిజర్వేషన్లపై అసంతృప్తి




శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : తిరుపతి జిల్లాలోని వ్యవసాయ మార్కెటింగ్ కమిటిల రిజర్వేషన్లపై తెలుగుదేశం,కూటమి పార్టీల్లో తీవ్ర అసంతృప్తి చోటు చేసుకుంది. ఐదేళ్ళ పాటు ఎన్నో వడుదుడుకులు ఎదుర్కొన్న నాయకులు నామినేటెడ్ పదవులపై ఆశలు పెంచుకున్నారు.కానీ రిజర్వేషన్ల మాయా జాలంలో ఆశలు గల్లంతు అయ్యాయి. ఇటీవల ఇద్దరు మంత్రులు శ్రీకాళహస్తి పర్యటనకు వచ్చినపుడు శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ పదవి గురించి తాటిపర్తి ఈశ్వరరెడ్డిని ఆశీర్వదిస్తూ మీ సతీమణికి అవకాశం కల్పించమని సూచించనపుడు ఈశ్వరరెడ్డి తనకే అవకాశం కల్పించాలని కోరిన విషయం విదితమే. తిరుపతి జిల్లాలో వివిధ మార్కెట్ కమిటిల రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు సమాచారం. ఈ నేపధ్యంలో వివిధ మార్కెటింగ్ కమిటిల చైర్మెన్ల రిజర్వేషన్ పరిశీలిస్తే ఎక్కువ మార్కెట్ కమిటిలు మహిళలకు రిజర్వేషన్ అయ్యాయి. శ్రీకాళహస్తి మార్కెటింగ్ కమిటి ఓసి మహిళకు కేటాయించగా సమీపంలోని బుచ్చినాయుడు మార్కెటింగ్ కమిటి ఎస్‌టిలకు కేటాయించారు. సూళూరుపేట మార్కెటింగ్ కమిటిని బిసి మహిళలకు కేటాయించారు. నాయుడుపేట మార్కెటింగ్ కమిటి ఓసి జనరల్ చేయగా గూడూరు మార్కెటింగ్ కమిటి కకూడా ఓసి జనరల్ చేసారు. వాకాడు మార్కెటింగ్ కమిటిని ఎస్‌సి మహిళకు కేటాయించగా చంద్రగిరి మార్కెటింగ్ కమిటిని బిసి మహిళలకు కేటాయించారు. పాకాల మార్కెటింగ్ కమిటిని ఎస్‌సి జనరల్ చేయగా తిరుచానూరు మార్కెటింగ్ కమిటిని ఓసి జనరల్ చేసారు. నాగలాపురం మార్కెటింగ్ కమిటిని ఓసి మహిళలకు పుత్తూరు మార్కెటింగ్ కమిటిని బిసి జనరల్, వెంకటగిరి మార్కెటింగ్ కమిటిని ఓసి మహిళకు కేటాయించినట్లు తెలిసింది.

**ఆశావహుల్లో అసంతృప్తి:**

తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనూ,పరిసరాల్లో మార్కెటింగ్ కమిటిల్లో హెచ్చుభాగం రిజర్వేషన్లలో మహిళలకు కేటాయించటంతో పాలకుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో మార్కెటింగ్ కమిటిలు అన్ని రిజర్వేషన్లుకు పోవటంతో ఆశావహులకు ఏం చెప్పాలనే సందిగ్దంలో పాలకులు ఉన్నారు. అయితే రిజర్వేషన్లకు సంబంధించి మంత్రి వర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రులు సర్దిచెప్పినట్లు సమాచారం.

## భక్తులకు చేసే సేవ భగవంతునికి చేసినట్లే

### -శ్రీవారిసేవకులతో టిటిడి చైర్మన్ నాయుడు



తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులకు సేవచేస్తున్న శ్రీవారి సేవకులు భగవంతునికి సేవచేసినట్లేనని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. ఈ అవకాశం అందరికీ రాదని, సేవచేసే అవకాశం వచ్చిన సేవకుల ధన్యవాదాలు తెలిపారు. రథసప్తమిన 2.50లక్షల మంది భక్తులకు అన్ని విధాలుగా ఓపికతో సేవచేసిన సేవకుల సేవలను ఆయన అభినందించారు. బుధవారం సాయంత్రం తిరుమలలోని శ్రీవారిసేవాదన్ 2లో శ్రీవారిసేవకులతో కలసి సమావేశమయ్యారు. తానూ ఓ సేవకుడినేనని మాట్లాడారు. శ్రీవారి ఆలయంలో పనిచేసేందుకు డిప్ సిస్టమ్ బటన్‌నొక్కి ఆన్‌లైన్‌లో 250మందికి సేవచేసేలా అలాట్మెంట్ చేశారు. ఈ సమావేశంలో సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, పిఆర్ఓ నీలిమ,శ్రీవారిసేవకులు పాల్గొన్నారు.

## సత్యవేడు నియోజకవర్గంలో... జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

### భూమిపూజలు, ప్రారంభోత్సవాలు



నారాయణవనం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వేంకటేశ్వర్ బుధవారం సత్యవేడు నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన విచ్చేశారు. ఈ సందర్భంగా సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం నారాయణవనం బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనస్వాగతం పలికారు. దుశ్శాలువ, పూలమాలతో సత్కరించారు. అక్కడ నుంచి పాలమంగళం దక్షణపుకండ్రిగ పంచాయతీ జడ్పీ హైస్కూల్ వద్ద కొత్తగా నిర్మించిన సిమెంట్‌రోడ్డును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి కలెక్టర్ ప్రారంభించారు. తర్వాత జడ్పీ ఉన్నత పాఠశాల పక్కన యానాధికాలనీకి వెళ్లే రోడ్డుకు సిసి రోడ్డు నిర్మాణం కోసం భూమిపూజల చేశారు. అనంతరం మధ్యాహ్నంభోజనం రుచి చూశారు. కెమిస్ట్రీ గది నిర్మాణంను పరిశీలించారు. అలాగే 400 మీటర్ల పరుగు ట్రాక్, ఇండోర్ ఔట్ స్టేడియం, జిమ్ముల కొరకు ఉపాధ్యాయుల బృందంను నియమించాలని అభ్యర్థించారు. అనంతరం పిచ్చాటూరు, నాగలాపురం మండలాల్లో కలెక్టర్ పర్యటన కొనసాగింది. ఆయనతో పాటు శ్రీకాళహస్తి ఆర్డీఓ బానుప్రకాష్‌రెడ్డి, జడ్పీటీసీ కోనేటి సుమన్‌కుమార్, మాజీ ఎంపిపి పి గోవిందస్వామి, ఆర్‌డి ఏకాంబరం, మండల టిడిపి అధ్యక్షులు ఎన్ భాస్కరన్, సర్పంచ్ గాంధీమతి, కందస్వామినాయుడు, సుబ్రమణ్యం, ఊరప్ప, కెఎస్‌రవి, శివకుమార్, గోవందశెట్టి, శంకరయ్య, నరేష్, పిజి ముకేష్, ఎంఇఓ ప్రభాకర్‌రాజు, ఎంపిడిఓ గుణశేఖర్, తహశీల్దారు జయరాములు, ఇజిఎస్ ఎపిడి సరిత, ఎపిఓ సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దు : జిల్లాకలెక్టర్

పెద్దపంజాణి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: వివిధ సమస్యలనిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకువచ్చే ప్రజలను అధికారులు కార్యలయాలచుట్టూ తిప్పించుకోరాదని జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు.బుధవారం పెద్దపంజాని మండలంలో జిల్లాకల్టెర్ ఆకస్మికపర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా మండల



కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీచేశారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ప్రసంగించారు.రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సుల్లోవచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి సమస్యలను పరిష్కరించాలని ఇందులో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. విఆర్వోలు ప్రతిరోజు సచివాలయాలకు వెళ్ళాలని రిజిస్టర్‌లో హాజరువేయాలని ఆదేశించారు.అదేవిదంగా పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు.గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు పారిశుధ్య పనులను రోజూ నిర్వహించాలని ఆదేశించారు.తాగునీటిట్యాంకుల్లో బ్లీచింగ్ చల్లి నీటిని సరఫరా చేయాలని సూచించారు.అనంతరం వివిధఅంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆర్డీఓ భవాని,తహశీల్దార్ అనిల్‌కుమార్,ఎంపిడీఓ బాలాజి,మండల సర్వేయర్ శిరాజ్, పంచాయతీ కార్యదర్శులు, మండలస్థాయి అధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించిన కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం 22వ వార్డులోని రాళ్ళపల్లి కూడలి, ఎల్.బి.నగర్, పద్మావతి నగర్, సరస్వతి నగర్, మునిరెడ్డి నగర్, తదితర ప్రాంతాల్లో హెల్త్, ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి కమిషనర్ తనిఖీలు నిర్వహించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పక్కనే ఉన్న సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో సిబ్బందికి, ప్రజలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. సచివాలయాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. రెసిడెన్స్ అసోసియేషన్ నాయకులు, ప్రజలకు తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇస్తే కలిగే ప్రయోజనాల గురించి కమిషనర్ స్వయంగా వివరించారు. నగరంలో ప్రజలు తమ సమస్యలను తెలిపితే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చి నగర శుభ్రతకు సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. మహేష్, లలిత, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ఆర్. ఐ. రాజశేఖర్, తదితరులు ఉన్నారు.


